# వెన్నుపోటు పొడిచిన వారిని ప్రజలు తరుముతారు




మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మడత వెంకట్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్యతో మాట్లాడుతున్న హరిప్రియానాయక్

- పదవులు ఇచ్చి గౌరవిస్తే అమ్ముడుపోవడం అవివేకం
- 20రోజుల్లో కాంగ్రెస్ ఖేల్ ఖతం
- ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్

ఇల్లెందు రూరల్, నవంబర్ 13: బీఆర్ఎస్‌కు వెన్నుపోటు పొడిచిన నాయకులను ప్రజలు వెంటపడి తరుముతారని ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఏక్తా హౌజ్‌లో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్‌లో పదవులు ఇచ్చి గౌరవించిన వారందరూ తమ స్వలాభం, స్వార్థం కోసం కాంగ్రెస్‌లో చేరి ఒక్కటయ్యారన్నారు. ఎంతమంది వెళ్లినా పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. పదువులు తీసుకున్న వారు పోయారని, ఏ పదవి లేకున్నా పార్టీని వెంకట్‌గౌడ్ నమ్ముకుని ఉన్నారన్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయఢంకా మోగించబోతుందన్నారు. 2018లో ఒక బంజారా బిడ్డగా మొదటి సారి ఇల్లెందులో ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందన్నారు. గత 70 సంవత్సరాల్లో బంజారా బిడ్డ నియోజవకర్గంలో గెలిచింది లేదన్నారు. చాలా మంది వెంకట్‌గౌడ్‌కు పార్టీలోకి ఆహ్వానిద్దామన్నప్పుడు వారిని సంప్రదిస్తే మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న దమ్మాలపాటి వెంకటేశ్వరరావుకు అభద్రతా భావం పెరిగిపోతుందని ఆయనను సంప్రదించలేదన్నారు. కాని నేడు నమ్మిన వారే పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్‌లో చేరారని పేర్కొన్నారు. వెంకట్‌గౌడ్‌ను పార్టీలోకి ఆహ్వానించినప్పుడు తన అనుచరులు, అభిమానులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని చెప్పారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరాలని మంచి నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు.ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో పార్టీని ముందుకు తీసుకెళ్లి గెలిపించే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా వెంకట్‌గౌడ్‌కు బాధ్యతలు అప్పజెప్పడం జరుగుతుందన్నారు. వెంకట్‌గౌడ్‌కు నియోజవర్గ వ్యాప్తంగా యువతతో పాటు అన్ని వర్గాల ప్రజల సహకారం ఉందన్నారు. గౌడ్‌కు ఉన్న రాజకీయ అనుభవంతో బీఆర్ఎస్ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నామన్నారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ మడత రమ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌గౌడ్‌కు శాలువా కప్పి సన్మానించారు.

**మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్యను కలిసిన హరిప్రియ**

మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్యను ఆయన నివాసంలో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్ కలిశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆయనను స్వాగతిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో ఆయన సేవలు, సంపూర్ణ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు రంగనాథ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జానీపాషా, కౌన్సిలర్లు జేకే శ్రీనివాస్, కొక్కు నాగేశ్వరరావు,రజిత, ఆజామ్, నాయకులు దండు సారయ్య, మేకల శ్యామ్, నెమలి ధనలక్ష్మి, కోడి రాజేందర్, రవిశంకర్, రాజు, చంద్రమౌళి, కోటగిరి రాజు, శివ, మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

**హరిప్రియను గెలిపించుకునే బాధ్యత నాది**
**మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌గౌడ్**

ఇల్లెందు రూరల్, నవంబర్ 13: ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్‌ను గెలిపించుకునే బాధ్యత నాది అని ఇల్లెందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ అన్నారు. సోమవారం ఏక్తా హౌజ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియనాయక్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కొన్ని నెలలుగా నియోజకవర్గ వ్యాప్తంగా నా అభిమానులు, అనుచరులతో కలిసి చేసిన సర్వేలో బీఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారిని ప్రజలు గెలిపించుకుంటే అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. గతంలో కోరం కనకయ్యకు 13 వేల మెజార్టీ తీసుకువచ్చానని, ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియనాయక్‌కు 30 వేల మెజార్టీ తీసుకొచ్చే విధంగా బాధ్యత తీసుకుంటానన్నారు. కనకయ్య ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలో ఇతర పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులకు గాలం వేయడం పరిపాటిగా మారిందన్నారు. ఇల్లెందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా నేను పదవీ బాధ్యతలు చేపట్టినప్పుడు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.120 కోట్లు సీఎం కేసీఆర్ ఇచ్చారని, అందుకే బీఆర్ఎస్ పార్టీని వదిలి ఏ పార్టీలో వెళ్ల లేదన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మడత రమ, రవిశంకర్, మామిడి శివ, కోటగిరిరాజు, మునాఫ్, కమల్‌కోరి, రమేష్, యాకూబ్, బొబ్బిలి అజయ్ పాల్గొన్నారు.



మడత వెంకట్‌గౌడ్ దంపతులను సన్మానిస్తున్న హరిప్రియానాయక్

## ముఖ్యమంత్రి కేసీఆర్‌కు స్వాగతం పలికిన దిండిగాల రాజేందర్



ఇల్లెందు, నవంబర్ 13: పినపాక నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ సోమవారం సబాస్థలి సమీపంలోని హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఉన్నారు.

## నాలుగు నామినేషన్‌ల తిరస్కరణ

ఇల్లెందు, నవంబర్ 13: ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికకు 34 మంది అభ్యర్థులు 59 నామినేషన్ సెట్లను సమర్పించారు. సోమవారం పరిశీలన అనంతరం సరైన పత్రాలు సమర్పించని కారణంగా నాలుగు నామినేషన్‌లను తిరష్కరించినట్లు ఆర్‌వో కాశయ్య తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గుగులోత్ రవి, యుగతులసి పార్టీకి చెందిన ఇస్లావత్ వినోద్, స్వతంత్ర అభ్యర్థులు కరపటి గోపాల్‌రావు, బానోత్ విజయలక్ష్మిల నామినేషన్లను తిరస్కరించామన్నారు.

## కార్మిక వ్యతిరేకి బీజేపీ ప్రభుత్వం: ఏపూరి

ఇల్లెందు, నవంబర్ 13: కార్మికులకు వ్యతిరేకంగా అనేక నల్ల చట్టాలు తెచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేకిగా మారిందని ప్రజా గాయకుడు, బీఆర్ఎస్ నాయకుడు ఏపూరి సోమన్న దుయ్యబట్టారు. సోమవారం పినపాకలో జరిగిన సీఎం ప్రజా ఆశీర్వాద సభకు హాజరై తిరిగి హైదరాబాద్ వెళ్తూ ఇల్లెందులో ఆటోడ్రైవర్లతో మాట్లాడారు. కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం త్రైమాసిక పన్నును రద్దు చేసి ఆటో డ్రైవర్లకు ఊరటనిచ్చిందని గుర్తు చేశారు. దేశానికి వెన్నుముకైన రైతులను దెబ్బతీసే మూడు చట్టాలను తీసుకొచ్చి రైతు వ్యతిరేకిగా మారిందన్నారు. దేశంలోని రైతులందరూ తిరగబడి ఢిల్లీలో 13 నెలలపాటు ఆందోళన చేశారన్నారు. ఆ ఉద్యమంలో సుమారు 750 మంది రైతులు చనిపోతే ప్రధాని మోదీ దిగివచ్చి ఆ చట్టాలను వెనక్కు తీసుకున్నాడని తెలిపారు. మరో వైపు ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్మేస్తు నిరుద్యోగుల ఉసురు పోసుకుంటాన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్ ధరలను పెంచి పేదల పొట్టకొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని ప్రజా కంఠక పాలనకు రానున్న రోజుల్లో చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. సోమన్నను కలిసిన వారిలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కుంటా నవాబ్, బీఆర్ఎస్ అనుబంధ ఆటో యూనియన్ నాయకులు సైదులు, రమేశ్, అశోక్, చందు, సలీం, మల్లేశ్, సదా, షఫి, చిన్నయ్య, విజయ్, వీఎస్ భద్రం తదితరులున్నారు.

## రాజాశ్యామల, చండియాగాలు చేసిన హరిప్రియ దంపతులు



యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ,హరిసింగ్ దంపతులు

టేకులపల్లి, నవంబర్13: ఇల్లెందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, హరిసింగ్‌నాయక్ దంపతుల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు మండలంలోని దాస్‌తండా గ్రామంలోని వారి స్వగృహంలో సోమవారం వేద పండితులు రాజాశ్యామల యాగం, చండియాగం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లెందు నియోజకర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, తలపెట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, నియోజక వర్గ బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటా..

**ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్**

**నియోజకవర్గంలో భారీగా బీఆర్ఎస్‌లో చేరిక**

**గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే**




గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ, మాట్లాడుతున్న హరిప్రియ

టేకులపల్లి, నవంబర్ 13: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలకు ఆకర్షితులై నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటానని ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థిని, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన గంగారం ఉప సర్పంచ్ జోగ సునీత, మెళ్లమడుగు ఉపసర్పంచ్ ఈసం నరేశ్ బీఆర్ఎస్ నాయకుడు ఇస్లావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో గంగారం, సపంత్‌నగర్ గ్రామానికి చెందిన 100కుటుంబాలు ఎమ్మెల్యే హరిప్రియానాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ కండవా కప్పి ఆహ్వానించారు. అలాగే మెళ్లమడుగు సెంటర్‌లో నాయకులు కంభంపాటి చంద్రశేఖర్‌రావు, శ్రీనివాసచౌదరి ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ ఈసం నరేశ్, 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన నచ్చి పార్టీలో చేరుతున్నామనారు. అనంతరం ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ.. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, పార్టీని నమ్ముకుని వచ్చిన వారిని కంటికి రెప్పలా కాపాడుతామని తెలిపారు. కార్యక్రమంలో చింతోని చెలక సర్పంచ్ ఈసం నీలమయ్య, నాయకులు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బానోత్ రామనాయక్, కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, బోడ బాలునాయక్, ఇస్లావత్ బాలునాయక్, దళపతి శ్రీనివాసరాజు, కుమ్మరి కిరణ్, ఆంతోటి రాకేశ్, కాలే అభినయ్, బానోత్ రవీందర్, బాలాజీ నాయక్, జాలది అప్పారావు, స్థానికులు జోగ శోభన్, రవీందర్, భారతి, గీత, దొర జోగ ప్రసాద్, పటేల్ కోర్స సమ్మయ్య, కంగల హరి, కారం రవి, కోటేశ్వరరావు, పాపారావు, కృష్ణ పాల్గొన్నారు.